TS-27-0016491

ప్రజా పక్షం.. ప్రజా గొంతు..

జయ జయహే

సూర్యోదయం

హైదరాబాద్ | సంపుటి -2 | సంచిక -146 | పేజీలు : 8 | ఎడిటర్ : శివకృష్ణ | గురువారం 10 సెప్టెంబర్ 2026 | వెల : 4/-

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న సూర్యోదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 9515342857

ఆ రెండూ కుట్రలే!

- స్పీకర్‌ను, శుద్ధి పేరుతో దళితులను అవమానించటాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది
- వ్యూహకర్తలు, ప్రత్యక్షంగా అమలు చేసిన వారిపై కేసులు పెడతాం: అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి
- విచారణ జరిపి జైలుకు పంపే ఏర్పాటు చేస్తాం
- విచారణాధికారిగా హైదరాబాద్ సిటీ పోలీసు జాయింట్ కమిషనర్
- ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకే కుట్రలు
- ఫామ్‌హౌస్ భేటీలోనే వ్యూహరచన.. కేసీఆర్ అనుచరులను ఉన్మాదులుగా మార్చి ఉసిగొల్పారు
- దళితులను అవమానించిన ఆ కుటుంబాన్ని సామాజికంగా బహిష్కరించాలన్న సీఎం
- వారిలోని అహంకార, అంటరానితన భావాన్ని యాసిడ్‌తో శుద్ధి చేయాలా? అంటూ ప్రశ్న
- ప్రభుత్వం స్పీకర్‌కు పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని స్పష్టీకరణ

హైదరాబాద్

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను, ఆయన మాతృ మూర్తిని కించపరిచి అవమానించటం, అనంతరం ఆయనకు మద్దతుగా నిరసన తెలిపిన దళితులు నడిచిన ప్రాంతాన్ని శుద్ధి చేయటాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలను కుట్ర లుగానే పరిగణిస్తున్నామని చెప్పారు. ఇందుకు వ్యూహకర్తలు, ప్రత్యక్షంగా అమలు చేసిన వారిపై ఆయా సెక్షన్ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేసి, విచారణ జరిపి జైలుకు పంపే ఏర్పాటు చేస్తామని అన్నారు. ముంబయిపై దాడి చేసిన కసబ్ లాంటి ఉగ్రవాదులకు కొన్ని అంశాలను నూరిపోసి ఉన్మాదులుగా మార్చి మన దేశంపైకి పంపిన తరహాలోనే, కేసీఆర్ కూడా తన అనుచరులకు ఇలాగే నూరిపోసి ఉన్మాదులుగా మార్చి ఉసిగొల్పారని ఆరోపించారు. దాంతో పేట్రేగిన నేతలు ఆ రోజు దళిత స్పీకర్‌ను కించపరచటమే లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఆ కార్యక్రమానికి ముందురోజు ఫామ్‌హౌస్‌లో జరిగిన భేటీలో చేసిన కుట్ర మొదలు ఆ తర్వాత వరుసగా చోటుచేసుకున్న ఘటనలపై సంపూర్ణ విచారణ చేపడతామన్నారు. హైదరా బాద్ సిటీ పోలీసు జాయింట్ కమిషనర్ విజయకుమార్‌ను - మిగతా3లో

భారత్, రష్యా రక్షణ ఒప్పందం

- ఈ సారి ఆ మూడింటిపైనే మెయిన్ ఫోకస్?!
- ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్
- ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ సుఖోయ్-57 సాంకేతిక బదిలీ
- అత్యంత శక్తివంతమైన బ్రహ్మోస్ క్షిపణి అప్‌గ్రేడేషన్
- ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించే మూడు ప్రధాన అంశాలు

విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదు

- సమాచారం లేని వాదనలను వ్యతిరేకిస్తుంది: సుప్రీంకోర్టు
- ఎన్‌సీఈఆర్‌టీపై కీలక వ్యాఖ్యలు చేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం
- విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదని వెల్లడి
- అయితే వాటిని సరైన వేదిక ద్వారా నిష్పక్షపాతంగా వ్యక్తం చేయాలని సూచన

కోహెడకు రూ.637.70 కోట్లు

- ప్రపంచస్థాయి పండ్ల మార్కెట్ తొలి దశ పనులకు అనుమతి
- 178.16 ఎకరాల విస్తీర్ణంలో ఈ సమగ్ర పండ్ల మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నారు
- మొదటి దశలో భాగంగా ఆరు వేలం హాళ్లు, వాటికి అనుబంధంగా మీజనైన్ ఏసీ అంతస్తులు నిర్మించనున్నారు.

హైదరాబాద్

రాష్ట్ర రాజధానికి సమీపంలో కోహెడలో నిర్మించనున్న ప్రపంచస్థాయి సమగ్ర పండ్ల మార్కెట్ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేలా చూడటమే లక్ష్యంగా దీన్ని నిర్మిస్తోంది. మార్కెట్ తొలి దశ పనులకు రూ.637.70 కోట్ల పరిపాలనా అనుమతిని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా - మిగతా3లో

ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీకి రూ.1,473 కోట్ల విరాళాలు

- కాంగ్రెస్ కంటే 7 రెట్లు ఎక్కువ
- ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో బీజేపీకి రూ.1,472.8 కోట్ల నిధులు
- కాంగ్రెస్ మొత్తం రూ.207.17 కోట్లు
- ఈసీకి సమర్పించిన ఖర్చుల వివరాల్లో వెల్లడి

విజయ్ నాయకత్వంలో కొత్త కూటమి

- సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్
- రెండో కూటమి సమన్వయ సమావేశంలో నిర్ణయం
- ఈ పేరే తమ కూటమి సిద్ధాంతాలను, అజెండాను తెలియజేస్తోందన్న తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు

శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్

- కేటీఆర్, హరీశ్‌రావుతో సహా 22 మందిపై యాక్షన్
- సభను అడ్డుకుంటున్న సభ్యుల సస్పెన్షన్‌కు మంత్రి శ్రీధర్‌బాబు సిఫారసు
- దీంతో సస్పన్షన్ వేటు వేస్తూ ప్రకటించిన స్పీకర్ ప్రసాద్ కుమార్
- బీఆర్ఎస్ సభ్యులను సెషన్ మొత్తం సస్పెండ్ చేసిన స్పీకర్

హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై శాసనసభలో సస్పెన్షన్ వేటు పడింది. దీంతో ఈ సమావేశాలకు మొత్తంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉండనున్నారు. శాసనసభ సజావుగా కొనసాగకుండా అడ్డుకుంటున్న బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌కు శ్రీధర్‌బాబు సిఫారసు చేయగా, స్పీకర్ అనుమతిస్తూ వేటు వేశారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, అనిల్ జాదవ్, కౌశిక్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, కోవా లక్ష్మి, - మిగతా3లో

శాంతి భద్రతలు, ఇతర అంశాలపై గవర్నర్‌కు

బీఆర్ఎస్ ఫిర్యాదు

- నిరుద్యోగులను ఏవిధంగా మోసం చేశారో వివరించాం
- శాసనసభ్యులపై పోలీసులు ఎలా దాడి చేశారో గవర్నర్‌కు ఆధారాలు చూపాం
- లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు
- మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల అనుచిత ప్రవర్తనపై ఫిర్యాదు చేసిన నేతలు
- శాంతిభద్రతలు, ఇతర అంశాలపై గవర్నర్‌కు ఫిర్యాదు

హైదరాబాద్

లోక్‌భవన్‌లో గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు కలిశారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల అనుచిత ప్రవర్తనపై, శాంతిభద్రతలు, ఇతర అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. శాసనసభ్యులపై నడిరోడ్డుపై పోలీసులు ఎలా దాడి చేశారో గవర్నర్‌కు ఆధారాలు చూపామని, ఎమ్మెల్యే సబితపై పోలీసుల దాడి, సునీత చీర లాగి దుశ్శాసన పర్వానికి తెరలేపడంపై ఆధారాలు సమర్పించామని తెలిపారు. తమపై దాడులు చేసి తమపైనే కేసులు పెట్టారని శివ్‌ప్రతాప్ శుక్లాకు వివరించామని పేర్కొన్నారు. దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు కాలేదని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి కూడా గవర్నర్‌కు వివరంగా తెలిపామని కేటీఆర్ తెలిపారు. వంద రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని అరచేతిలో స్వర్గం చూపారని, కానీ ప్రభుత్వంలోకి వచ్చి వెయ్యి రోజులైనా - మిగతా3లో

ప్రజా పక్షం.. ప్రజా గొంతు..
జయ జయహే
సూర్యోదయం
https://suryodhayam.com/
https://epaper.suryodhayam.com/
MANA SHOW
గురువారం
10 సెప్టెంబర్
2026

గాగిలాపూర్‌లో అనధికార అంతస్తు కూల్చివేత

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : డిప్యూటీ కమిషనర్ డా. ఎస్. వెంకట మణికరన్

దుండిగల్. సెప్టెంబర్ 09.(సూర్యోదయం):

దుండిగల్ సర్కిల్ పరిధిలోని గాగిలాపూర్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అనధికార అంతస్తుపై మున్సిపల్ అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు.వివరాల ప్రకారం, గాగిలాపూర్‌లోని ప్లాట్ నెం.116, సర్వే నెం.192లో భవన యజమాని ఎస్ ం2 అంతస్తుల నిర్మాణానికి అనుమతి పొందినప్పటికీ, అదనంగా ఎస్ ం3 అంతస్తును నిర్మిస్తున్నట్లు గుర్తించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఈరోజు కూల్చివేతలు నిర్వహించారు.ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరన్ మాట్లాడుతూ, అనుమతులకు విరుద్ధంగా చేపట్టే ఎలాంటి నిర్మాణాలను కూడా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజలు తప్పనిసరిగా అనుమతుల మేరకే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.దుండిగల్ సర్కిల్ పరిధిలో తక్కువ విస్తీర్ణంలో అనుమతులు లేకుండా లేదా అనుమతులకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక విధమైన అనుమతి తీసుకుని, క్షేత్రస్థాయిలో అదనపు అంతస్తులు లేదా ఇతర అనధికార నిర్మాణాలు చేపడుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఇలాంటి అక్రమ నిర్మాణాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, అవసరమైన చోట భారీ కూల్చివేతలు కొనసాగిస్తామని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, టీపీఎస్ ముఖేష్ సింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజాకవి కాళోజికి ఘన నివాళి

దుండిగల్. సెప్టెంబర్ 09.(సూర్యోదయం):

తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్ శ్రీ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరన్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాళోజి నారాయణరావు జీవితాంతం కలంతోనూ, గళంతోనూ పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో ప్రజాస్వామ్య విలువలు, మానవతా భావాలు పెంపొందించేందుకు కాళోజి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.కాళోజి ఆశయాలు, విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించిన మహాకవిగా కాళోజి ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, టీపీఎస్ ముఖేష్ సింగ్, ఏఎంసీ లక్ష్మయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు.

తాతా మధు వెంటనే రాజీనామా చేయాలి

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్.

కుత్బుల్లాపూర్. సెప్టెంబర్ 09.(సూర్యోదయం):

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే స్పీకర్ కు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్. డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల ఎల్లయ్య కాక ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు బి ఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ శివ. కాంగ్రెస్ యూత్ నాయకులు సందీప్. మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి.. ఏసీపీ బాలగంగి రెడ్డి

కుత్బుల్లాపూర్. సెప్టెంబర్ 09.(సూర్యోదయం):

కుత్బుల్లాపూర్ డివిజన్ ఏసీపీ ఎ.సి. బాలగంగి రెడ్డి జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులతో సమావేశమై వారి సమస్యలు, సంక్షేమం , సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గృహప్రవేశాలు, దుకాణాల ప్రారంభోత్సవాలు, పండుగలు, ఇతర మతపరమైన కార్యక్రమాల సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేయడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ పోలీస్ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల్లో ట్రాన్స్‌జెండర్లకు అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. సమాజానికి ఉపయోగపడే గౌరవప్రదమైన వృత్తులను ఎంచుకుని స్వయం సమృద్ధి సాధించాలని, భిక్షాటన మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజ అభివృద్ధిలో భాగస్వాములై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ కె. రవి కుమార్, సెక్టార్ ఎస్ఐలు ప్రేమ్ సాగర్, శ్రీనివాస్, శ్యామ్ బాబు, రామచంద్రయ్య తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సూర్యోదయం న్యూస్ : సంగారెడ్డి 10 సెప్టెంబర్ 2026

జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వినాయక చతుర్థి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి బుధవారం జిల్లా కలెక్టర్ , ఎస్పీ తో కలిసి కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.
గణేష్ మండపాల ఏర్పాటులో నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. మండపాల వివరాలను నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలను నివారించేందుకు నాణ్యమైన విద్యుత్ వైరింగ్, తగిన భద్రతా పరికరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు.
గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు క్రేన్లు, తగిన లైటింగ్, బారికేడింగ్, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు.
నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.
పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించేలా ప్రజలు, ముఖ్యంగా యువతలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమంలో పోలీసుల సూచనలు, నిబంధనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ కోరారు.
పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆవిష్కరించారు. అనంతరం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, కాలుష్య నియంత్రణ మండలి, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్అండ్బీ, మత్స్యశాఖ, నీటిపారుదల, వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్, అగ్నిమాపక శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సంగారెడ్డి తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

గణేశ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి.. ఏసీపీ బాలగంగి రెడ్డి

కుత్బుల్లాపూర్. సెప్టెంబర్ 09.(సూర్యోదయం):

రాబోయే గణేశ చతుర్థి ఉత్సవాల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ డివిజన్ ఏసీపీ ఆధ్వర్యంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేశ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు , స్థానికులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గణేశ ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అధిక శబ్ద కాలుష్యానికి దారితీసే సౌండ్ సిస్టమ్‌లు, డీజేలు , వాయిద్యాలను ఉపయోగించకుండా వీలైనంత వరకు సాంప్రదాయ బ్యాండ్లు, సంగీత వాయిద్యాలనే వినియోగించాలని సూచించారు.ఉత్సవాల సమయంలో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి నిర్వాహక కమిటీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే చెరువులు, కుంటలు మరియు ప్రభుత్వం నిర్ణయించిన ప్రదేశాల్లోనే గణేశ విగ్రహాల నిమజ్జనం నిర్వహించాలని, నిమజ్జన సమయంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ కె. రవి కుమార్, సెక్టార్ ఎస్ఐలు ప్రేమ్ సాగర్, శ్రీనివాస్, శ్యామ్ బాబు, రామచంద్రయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్

ఫీస్ రియంబర్స్మెంటు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

తహశీల్దార్ కు వినతి పత్రం

బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్

రాయపర్తి : పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి అని రాయపర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కు ఈ మేరకు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ (బీజేపీ) ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ జేయునది 15 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా 40లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా విద్యార్థులు గత పన్నెండు ఏళ్ళుగా తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని,ఉన్నత చదువులు మధ్యలోనే ఆపివేసి డ్రాపౌట్స్ గమిగిలిపోతున్నారని

ఆర్డర్లు వచ్చినా.. కదలని ఉపాధ్యాయులు

డీఈఓ ఆదేశాలకూ విలువ లేదా?

సంఘాల ఒత్తిళ్లకు తలొగ్గుతున్న విద్యాశాఖ?

భీమదేవరపల్లి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత సమస్య నెలలు గడుస్తున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు కావస్తున్నా పలు పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు బోధన ఇబ్బందికరంగా మారింది. కొరత ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించేందుకు జిల్లా, మండల పరిధిలో 248 మందిని వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద డెప్యూటేషన్ చేసినట్లు సమాచారం.అయితే డెప్యూటేషన్ ఉత్తర్వుల అమలులో జాప్యం జరుగుతుండటంతో సమస్య కొనసాగుతోంది. మరోవైపు ఉపాధ్యాయ సంఘాల అభ్యంతరాలు, తమకు అనుకూలమైన ప్రాంతాల్లోనే విధులు కొనసాగించేందుకు జరుగుతున్న ప్రయత్నాలే జాప్యానికి కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత స్పష్టంగా ఉన్నప్పటికీ విద్యాశాఖ అధికారులు చొరవ